మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న **నమస్తే హైదరాబాద్** తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :193 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 11-12-2024 పేజీలు :4 వెల : 2రూ


# మీ వైఖరి ఏంటి..?




**నమస్తే హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరపు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు.అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# గ్రూప్ 2 పరీక్ష వాయిదాకు హైకోర్టు నిరాకరణ..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 10: తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరపు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/ 23542187ను సంప్రదించవచ్చు. లేదా helpdesk@tspsc.gov.in కు ఈ మెయిల్ చేయవచ్చు.

## ఆయిల్ పామ్ పంటపై అధికారులు దృష్టి సారించండి:



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: మార్చి 2025 నాటి కల్లా లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగు చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ పథకాల అమలను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉద్యాన, వ్యవసాయ, మార్కెటింగ్ పథకాల అమలు, అధికారుల పనితీరుపై సచివాలయంలో రాష్ట్రస్థాయి అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు జారీ చేశారు. కాగా, పథకాల పురోగతిపై తుమ్మలకు అధికారులు పలు నివేదికలు సమర్పించారు. వాటిని పరిశీలించిన మంత్రి.. ఈ ఏడాది రైతులకు మరింత లబ్ధి చేకూర్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్నదాతలకు యంత్రపరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించి వారి వృద్ధికి సహకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతన్నలకు చేయూత నిచ్చి పంటల దిగుబడి పెంచే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రాథమిక సహకార సంఘాల బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.

## రిపోర్టర్లపై దాడి చేసిన కలెక్షన్ కింగ్



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: మంచు ఫ్యామిలీ వివాదం రచ్చకెక్కింది. మంచు మనోజ్ వర్సెస్ మోహన్ బాబు మధ్య వివాదం తీవ్రస్థాయికి చేరింది. మొన్నటి నుంచి పూటకో ట్విస్ట్ నెలకొంటుంది. మోహన్ బాబు, మనోజ్ ఒకరిపై ఒకరు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. గన్ మెన్ కావాలని ఇంటెలిజెన్స్ ఏడీజీని మనోజ్ కలిశారు. ఆ తర్వాత జల్ పల్లిలో గల ఇంటికొచ్చిన మనోజ్.. తన వస్తువులను వాహనంలో తీసుకొని వచ్చారు. మోహన్ బాబు ఇంటికి మనోజ్ రావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అక్కడి నుంచి జల్ పల్లిలో గల ఫామ్ హౌస్ కు మంచు మనోజ్ దంపతులు చేరుకున్నారు. అక్కడికి మోహన్ బాబు, విష్ణు కూడా వచ్చారు. మనోజ్ ను లోపలికి రానీయకుండా వాచ్ మెన్ గేటు మూసివేశారు. అక్కడ వాగ్వివాదం జరిగంది. మనోజ్ పై విష్ణు బౌన్సర్లు దాడి చేశారు. అక్కడికొచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు రిపోర్టర్లపై దాడి చేశారు. మోహన్ బాబు దాడి చేస్తుండగా పోలీసులు అక్కడే ఉన్నారు. అయినప్పటికీ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు.మోహన్ బాబు దాడి చేసిన మీడియా ప్రతినిధి ఒక్కరు అయ్యప్ప స్వామి మాలలో ఉన్నారు. దాంతో జల్ పల్లిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పరిస్థితి చేయి దాటడంతో.. మోహన్ బాబు, విష్ణు గన్ లను ఉన్నతాధికారులు సీజ్ చేశారు.

# గ్రామాల్లో రెవెన్యూ కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అరుణోదయ తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. ప్రైవేట్, అసైన్డ్, ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్, భూదాన భూముల జాబితాను ప్రకటించాలని ఆమె కోరారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం రాత్రి రాష్ట్ర రైతాంగ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ భూస్వాములు, పాలకులు, మాఫియాలు, గ్రామస్థాయి పాలక పార్టీల నాయకులు ప్రభుత్వ, అసైన్డ్ భూములను అప్పనంగా కాజేసేందుకే ధరణిని తీసుకొచ్చార న్నారు. గ్రామాల్లో ప్రతి సంవత్సరం భూముల లావాదేవీలు, కొనుగోలు, అమ్మకాలు, మార్పుల వివరాల పోస్టర్లను అతికించాలన్నారు. భూముల యాజమాన్య మార్పులు ఏవైనా వాటి నిజనిర్ధారణకు గ్రామ ప్రజాసభల వేదికను ప్రామాణికంగా తీసుకునే పద్ధతిని ప్రవేశపెట్టాలన్నారు. గ్రామ గ్రామాన రైతు కూలీలు కౌలుదారుల పోరాట జెండా ఎగరవేయాలన్నారు. కార్యక్రమంలో పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ బాబురావు, ఆచార్య కట్టబవంతరెడ్డి, సామాజిక విశ్లేషకుడు దొంతి నరసింహారెడ్డి, రైతు స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగన్న, పీఆర్పీఎస్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాతో పెట్టుకుంటే దబిడి దిబిడే

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఉద్యమకారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ(మంగళవారం) మీడియా సమావేశం

2లో



# మాతో పెట్టుకుంటే దబిడి దిబిడే

నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని పెట్టుకున్నారని మండిపడ్డారు. హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి ప్రజలకు వద్దని అన్నారు. బీద తెలంగాణ తల్లిని పెట్టామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. తెలంగాణ ఆడబిడ్డలు ధనవంతులు కావద్దా అని ప్రశ్నించారు. ఉద్యమకారులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదని చెప్పారు. ఉద్యమ కారులతో పెట్టుకోవద్దని కవిత అన్నారు.'ఉద్యమ కాలంలో టీజీ అని ఉంది కాబట్టి రాష్ట్రానికి టీజీ అని పేరు పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమ కాలం నుంచి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు మార్చారు. తెలంగాణ ఉద్యమంలో అందరూ కలిసి ఉద్యమకాలం నాటి విగ్రహాన్ని పెట్టుకున్నారు. రేవంత్‌రెడ్డి పెట్టిన విగ్రహంలో ఏం ప్రత్యేకత ఉంది. జొన్నలు, మక్కలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పండవా. తెలంగాణలో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ. బతుకమ్మకు కాంగ్రెస్ హస్తం గుర్తు పెట్టి ఇదే తెలంగాణ తల్లి అంటున్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు నజరానా ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళలకు విగ్రహాలు పెట్టి పురుషులకు వరాలు ఇస్తున్నారు. బెల్లి లలిత, మల్లు స్వరాజ్యం ఇతర తెలంగాణ మహిళా మణులకు గుర్తింపు ఏది. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి తెలంగాణ జాతరలు, ఆడబిడ్డల పేర్లు తీయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టుకోవాలని ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. ఉద్యమకాలం నాటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజలు కోరుకున్నారు. ప్రభుత్వం ప్రజలను భయపెట్టడం సరికాదు" అని కవిత పేర్కొన్నారు.

## బోనగిరి నరసింహులు ను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలంలోని పెద్ద మదూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి నరసింహులు హైదరాబాదులో నిమ్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి బోనగిరి నరసింహులను పరామర్శించి వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పి నిమ్స్ హాస్పటల్ లో ఉన్న డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, సీతారాంపురం మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు,

## పిర్జాదిగూడ ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్లో సీఎం కప్ 2024 క్రీడోత్సవాలు ..





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ లో సీఎం కప్ 2024 క్రీడోత్సవాలు నిర్వహించారు ఈ పోటీలను మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన క్రీడల్లో విజేతలకు మేయర్ అమర్ సింగ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుభాష్ నాయక్, సీనియర్ నాయకులు యాసారం మహేష్,స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు,క్రీడాకారులు మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

## బల్మూరి రావు సుమన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్త కిషోర్ గౌడ్ చేతుల మీదుగా దివ్యాంగుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ.

బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్ ):డిసెంబర్ 10 బోడుప్పల్ చెంగిచర్ల లోని కొత్త కిషోర్ గౌడ్ ఆఫీసు లో ఈ నెల డిసెంబర్ 29 వ తారీఖు బోడుప్పల్ చెంగిచర్ల లో జరగపోవు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ కొత్త కిషోర్ గౌడ్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ విజయవంతం గా జరిగింది. డిసెంబర్ 29వ తేదీన బల్మూరి రావు సుమన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం లో ప్రతిభా గల దివ్యాంగులకు అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది.అలాగే ఈ కార్యక్రమంలో టైలరింగ్ లో శిక్షణ తీసుకొని టైలరింగ్ సర్టిఫికెట్ ఉన్నా వారికి ఉచితంగా కుట్టు మిషన్ అందించడం జరుగుతుంది.అలాగే ఈ కార్యక్రమంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ ఉంటుంది.కిషోర్ గౌడ్ మాట్లాడుతూ మా యొక్క తమ్ముళ్ళు అన్న మహేష్ గౌని యాదగిరి నిర్వహించబోయే ఈ చక్కటి కార్యక్రమానికి




రాష్ట్ర నలుమూలల నుంచి దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ కార్య నిర్వాహక సభ్యులు అన్న మహేష్ చైర్మన్,గౌని యాదగిరి.అలాగే బోడుప్పల్ దివ్యాంగుల నాయకులు బొడ్డు వెంకన్న మరియు తదీతరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం..

**- తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీశారు.**

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మార్చాలనుకోవటం మూర?త్వం.**



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట మున్సిపల్ కార్పొరేషన్ల



బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి క్షమాపణ చెపుతు పాలభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా ఉందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి అన్నారు.

కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చక పొగ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతిసేల విగ్రహంలో మార్పులు చేశారని, తెలంగాణ తల్లి విగ్రహం పోరాటంతో నెలకొల్పబడిన రూపమని అది తెలంగాణ కోసం పోరాడి తెచ్చుకున్న వారికే ఆ మమకారం తెలుస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల వెంటే ఉంటామని పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు అన్నారు.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ సామలబుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘూపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి,మీసాల కృష్ణ,చక్రపాణి గౌడ్,ఉప్పరి విజయ్,యాసారం శ్రీనివాస్, జోగిరెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు ..ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ

హనుమకొండ డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్):

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ద్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82 వరంగల్ 61 వున్నాయి.

అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా



నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు అట్టి వాహనదారులకు ఆర్టీఐ ద్వారా 03 నెలలు ల్కెసెన్సు రద్దు చేయడం మరియు అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది .. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు: తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు.

ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎస్.ఐలు క్రాంతికుమార్, రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



హనుమకొండ డిసెంబర్ 10 నమస్తే హైదరాబాద్ హనుమకొండ జిల్లా: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాలు హనుమకొండ జిల్లాలో ఘనంగా జరిగాయి. గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఉచ్చుత శ్రీకాంత్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వీసంపల్లి నగేష్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెబోయిన మహేష్ రాష్ట్ర ఈసీ మెంబర్లు పాక శ్రీనివాస్ యాదవ్,బేతు శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి అనాధలకు,నీళ్లు భోజనం పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు ఉచ్చుత శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మానవ హక్కులకు భంగం కలిగిన, మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ఏర్పాటైన తమ సంస్థ దేశంలోనే బలమైన వేదికగా తయారైందని ఆయన అన్నారు. తమ సంస్థ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఆధ్వర్యంలో పేద ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు అందరూ మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీని ప్రజల్లో తీసుకుపోవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, జాతీయ మానవ హక్కుల కమిటీని గ్రేటర్ వరంగల్లో విజయపథంలో నడిపించడానికి తమ వంతు పాత్ర కచ్చితంగా ఉంటుందని పేర్కొన్నారు

# ఎయిర్పోర్ట్ పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ..



హనుమకొండ డిసెంబర్ 10 నమస్తే హైదరాబాద్ కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు న్యూఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం 205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్ర మెటీరియల్ అందజేసిన ఉపాధ్యాయుడు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 10: తుంగతుర్తి మండల పరిధిలోని బండరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కడపర్తి శ్రీనివాస్ నాయుడు తన సొంత ఖర్చులతో పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధత కొరకు భౌతిక శాస్త్రం మెటీరియల్ ను మంగళవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అందజేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ హాజరయ్యి మెటీరియల్ ని విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా జీవితంలో ఉన్నత ఆశయాలు ఏర్పరచుకొని వాటి లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకన్న, పి కోటయ్య, గీత ,సుజాత, హాకిం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సేవ 108 అంబులెన్స్ నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 10) నాగారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉచిత సేవ 108 అంబులెన్స్ నూతన వాహనాన్ని మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల పక్షపాతి అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండో లో మాస్టర్ డిగ్రీ పొందిన గ్యార నరేష్



ఘట్కేసర్ డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలోని గ్యార నరేష్ టైక్వాండోలో మాస్టర్ డిగ్రీ పొందడం జరిగింది.

ఘట్కేసర్ గురుకుల్ మైదానంలో సీఎం కప్ క్రీడల ప్రారంభోత్సవం అనంతరం నరేష్ ను అభినందించిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్నరేష్ మాట్లాడుతూ తనకు శిక్షణ ఇచ్చిన గ్రాండ్ మాస్టర్ 30 సార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ గోల్డ్ రికార్డ్ రహిత జయంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తను నేర్చుకున్న విద్యను ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఉచితంగా నేర్పించేందుకు సిద్ధమయ్యానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టైక్వాండోచ్ కేపీ హనుమంతు, సీనియర్ జి. నాగరాజు, ఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బబ్బురి రిత్విక్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు..

## హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ వారి తమ్ముడు బబ్బురి నాగరాజు మమత కుమారుడు రిత్విక్ మొదటి పుట్టినరోజు సందర్భంగా జనగాం జిల్లా లింగాల ఘనపూర్ మండలం వడిచర్ల గ్రామంలో నక్షత్ర గార్డెన్ లో రిత్విక్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కేక్ కట్ చేసి రిత్విక్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, మాజీ మంత్రి తాటికొండ రాజయ్య , ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పల్ల సుందర్ రాంరెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖలు మార్చి తెలంగాణ సచివాలయం ముందు నూతన విగ్రహం ఏర్పాటుకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలదండ వేసి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మండిపడ్డ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రేవంత్ రెడ్డి నీకు తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలుసా అంటూ ఎద్దేవా చేశారు. వెయ్యి మంది తెలంగాణ బిడ్డలను బలి తీసుకున్న బలి దేవత సోనియాగాంధీ అని రేవంత్ రెడ్డి కి సిగ్గు లేదని సోనియా గాంధీని నాడు బలి దేవతన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు దేవత అంటున్నాడని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని తన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక కూడా తన ప్రవర్తన మారటం లేదు. ఒకపక్క ఆశ వర్కర్ ను పోలీసులతో అరెస్టులు చేస్తూ లాఠీ చార్జీలు చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీస్తూ మహిళాభివృద్ధికి చేస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వ%శీ% అనడానికి నీకు నోరు ఎలా వచ్చిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ చేసిన ఘనత కెసిఆర్ దని కాంగ్రెస్ ఓటు వేసిన ప్రజలంతా తప్పు చేశామని భావిస్తున్నారని అన్నారు మాజీ మంత్రి అనంతరం అనాధ ఆశ్రమంలో అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## విజయ్ సేతుపతి ఫాలో అవుతున్న ఒకే ఒక్క హీరోయిన్..



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి.. ఆయన గురించి, ఆయన నటన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోగా తమిళ్ ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు విజయ్ సేతుపతి. హీరోగానే కాదు విలన్ గానూ నటించి మెప్పిస్తున్నాడు విజయ్ సేతుపతి. తమిళ, తెలుగు, మలయాళం, హిందీ చిత్రాల్లో నటించాడు. విజయ్ సేతుపతి తమిళంలో వచ్చిన 'తెన్మేర్కు పరువాకత్రు' అనే సినిమా ద్వారా హీరోగా పరిచయమయ్యాడు. అంతకుముందు కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించాడు. అలాగే విజయ్ సేతుపతి హీరోగా నటించిన పిజ్జా సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు విజయ్. ఆయన తమిళంలో నిర్మాతగా, స్క్రీన్ ప్లే రచయితగా, పాటల రచయితగా, గాయకుడిగా కూడా కొన్ని సినిమాలకు పనిచేశాడు.హీరోగానే కాదు విలన్ గాను ప్రేక్షకులను మెప్పించాడు విజయ్ సేతుపతి. తెలుగులో ఉప్పెన సినిమాలో విలన్ గా నటించాడు. అంతకన్నా ముందు తెలుగులో 2019లో వచ్చిన సైరా నరసింహారెడ్డి సినిమా ద్వారా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. 2021లో ఉప్పెన సినిమాలోని రాయణం పాత్రలో నటించి తెలుగు ప్రేక్షకులకి దగ్గరయ్యాడు. ఇక హిందీలోనూ నటించి మెప్పించారు. అక్కడ షారుఖ్ ఖాన్ జవాన్ సినిమాలో విలన్ గా చేశాడు. అలాగే మేరీ క్రిస్మస్ సినిమాలోనూ నటించాడు.



## శీతాకాలంలో నారింజ పండ్లు తినొచ్చా?



చలికాలంలో చల్లటి వాతావరణం కారణంగా చాలా మంది ఈ సీజన్‌లో సీజనల్ ఫ్రూట్స్ అయిన నారింజలను తినడానికి వెనుకాడతారు. నారింజ పండ్లను తింటే జలుబు, ఫ్లూ వస్తాయని భయపడుతుంటారు. నిజానికి, ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. చలికాలంలో దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే నారింజ పండును తప్పనిసరిగా ఈ కాలంలో తినాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు.బరువు తగ్గడంలో సహాయపడుతుంది

నారింజ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ పండులోని పీచు ఆకలిని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది**

చలికాలంలో చలిగాలుల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. ఈ వ్యాధితో పోరాడటానికి బలమైన రోగనిరోధక శక్తిని కలిగి ఉండటం అవసరం. ఆరెంజ్ ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పూర్తి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.కడుపు ఆరోగ్యాన్ని కాపాడుతుంది

నారింజలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది పేగులను బాగా శుభ్రపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

**చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది**

ఆరెంజ్ పండులో విటమిన్ సి, ఇ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మం శుభ్రపడుతుంది. ముఖంపై ముడతలు తగ్గుతాయి. అంతేకాకుండా ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేస్తుంది. బ్లాక్ హెడ్స్, మచ్చల వల్ల ఏర్పడే మచ్చలను తొలగిస్తుంది.

**గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

పొటాషియం స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కానీ నారింజలో పొటాషియం కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి దీన్ని రెగ్యులర్ వినియోగం హృదయనాళ వ్యవస్థను బలోపేతం చేయడానికి, సరిగ్గా పని చేయడానికి సహాయపడుతుంది.

**కిడ్నీలో రాళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది**

నారింజలోని సిట్రిక్ యాసిడ్ కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఇది మూత్రంలో సిట్రేట్ స్థాయిని పెంచుతుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తుంది.

## రూ. 1 లక్ష చెల్లించండి.. కారు తీసుకెళ్లండి..




మారుతి సుజుకి కార్లు సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో ఉంటాయి. మంచి మైలేజీని కూడా ఇస్తాయి. ఇండియన్ మార్కెట్లో బాగా ఇష్టపడే ఈ కార్లలో విభిన్న మోడల్స్ ఉన్నాయి. ఈ కార్లలో ఒకటి మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్. కంపెనీ ఈ కారు %జచీ+% వెర్షన్‌ను కూడా విక్రయిస్తుంది. మీరు ఈ కారును కొనుగోలు చేయాలనుకుంటే, పూర్తి మొత్తాన్ని చెల్లించే బదులు, మీరు ఫైనాన్స్ కూడా చేయవచ్చు. దీని కోసం మీరు డౌన్ పేమెంట్, ఈఎంఐ గణనను అర్థం చేసుకోవాలి. మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ సిఎన్‌జి బేస్ మోడల్ ఎల్‌ఎక్స్‌ఐ దీని ఆన్-రోడ్ ధర ఢిల్లీలో రూ. 6 లక్షల 45 వేలు. నగరాలను బట్టి ఈ ధర మారవచ్చు. దీని బేస్ మోడల్‌ను కొనుగోలు చేయడానికి మీరు రూ. 1 లక్ష డౌన్ పేమెంట్

ఈ కారును కొనుగోలు చేయడానికి, మీరు 9.8 శాతం వడ్డీ రేటుతో 5 సంవత్సరాల పాటు బ్యాంక్ లేదా ఫైనాన్స్ కంపెనీ నుండి రుణం తీసుకుంటే, మీకు రూ. 5.45 లక్షల వరకు రుణం లభిస్తుంది. ఇప్పుడు మీరు బ్యాంక్ లేదా కంపెనీ తీసుకున్న ఈ లోన్‌ని %జువీ×% రూపంలో తిరిగి చెల్లించాలి. మీరు 5 సంవత్సరాల పాటు వడ్డీ రేటుతో సహా మొత్తం రూ.6.91 లక్షలు బ్యాంకుకు చెల్లించాలి. ఈ రుణాన్ని తిరిగి చెల్లించడానికి మీరు ప్రతి నెలా రూ. 11,000 %జువీ×% చెల్లించాలి. రుణం, వడ్డీ రేటు మీ క్రెడిట్ స్కోర్‌పై ఆధారపడి ఉంటుందని తెలుసుకోవడం ముఖ్యం. మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ సిఎన్‌జిలో మీరు 1.0 లీటర్ ఇంజన్‌ని పొందుతారు. ఇది గరిష్టంగా 57బిహెచ్‌పి పవర్, 89ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఎంపికను కలిగి ఉంది. %ఝెస్త్రశీఅ=% మైలేజ్ 32.52 %ఎఎ/నిస్త్ర% నుండి 34.05 %ఎఎ/నిస్త్ర% వరకు ఉంటుంది. వ్యాగన్‌ఆర్ సిఎన్‌జికి ఎల్‌ఎక్స్‌ఐ (రూ. 6.42 లక్షలు), విఎక్స్‌ఐ (రూ. 7.23 లక్షలు) అనే రెండు వేరియంట్‌లు ఉన్నాయి.

## రాజస్థాన్ చిచ్చర పిడుగుపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు



భారతదేశపు 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ, ఐపీఎల్ 2025 వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ. 1.1 కోట్లకు కొనుగోలు చేయబడిన తర్వాత, మరోసారి అతని వయస్సు కు సంబంధించి వివాదం నెలకొంది. శ్రీలంకతో జరిగిన %ఖ%-19 ఆసియా కప్ మ్యాచ్‌లో వైభవ్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో 5 సిక్సర్లు, 5 ఫోర్లతో 67 పరుగులు సాధించాడు. ఈ ప్రదర్శన పాక్ మాజీ క్రికెటర్ జునైద్ ఖాన్ దృష్టిని ఆకర్షించింది, అయితే అతను ఈ యువ క్రికెటర్ వయస్సు నిజంగా 13 ఏళ్లేనా అని ప్రశ్నించాడు.జునైద్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైభవ్ బ్యాటింగ్ వీడియోను పోస్ట్ చేస్తూ, "13 ఏళ్ల పిల్లవాడు ఇంత పెద్ద సిక్సర్లు కొట్టగలడా?" అని ఆశ్చర్యపోయాడు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారి తీస్తే, వైభవ్ కుటుంబం ఈ ఆరోపణలను తిరస్కరించేందుకు ముందుకు వచ్చింది.వైభవ్ తండ్రి సంజీవ్ సూర్యవంశీ, బీసీసీఐ నిర్వహించిన బోన్ టెస్టింగ్, వయస్సు నిర్ధారణ పట్ల పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఆయన ప్రకటనలో, "వైభవ్ 8½ ఏళ్ల వయస్సులోనే %దీజజ×% బోన్ టెస్టింగ్ ను క్లియర్ చేశాడు. అతను ఇప్పటికే భారత %ఖ%-19 తరపున ఆడాడు. మేము మళ్లీ ఎప్పుడైనా వయస్సు పరీక్ష చేయించడానికి సిద్ధంగా ఉన్నాం," అని స్పష్టంగా తెలిపారు.వైభవ్ ప్రయాణంలో బీహార్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ తివారీ ఆశీస్సులు, మద్దతు కీలకమైనవని ఆయన గర్వంగా చెప్పారు.ఐపీఎల్ వేలంలో, వైభవ్ బేస్ ధర రూ. 30 లక్షలు ఉండగా, ఢిల్లీ క్యాపిటల్స్ మొదట బిడ్డింగ్ ప్రారంభించింది. అయితే, రాజస్థాన్ రాయల్స్ చివరకు రూ. 1.1 కోట్లకు అతన్ని సొంతం చేసుకుంది. రాయల్స్ అతని ప్రతిభను పరిగణలోకి తీసుకుని నాగ్‌పూర్‌లో ట్రయల్స్‌కు పిలిచింది. ట్రయల్స్‌లో వైభవ్ తన సత్తా చాటుతూ, ఒక ఓవర్‌లో 17 పరుగుల లక్ష్యాన్ని పూర్తి చేశాడు. విక్రమ్ రాథోర్ సమక్షంలో, అతను ఎనిమిది సిక్సర్లు, నాలుగు ఫోర్లతో తన ప్రతిభను నిరూపించాడు.ఈ యువ సంచలనం పై ఉన్న ఆరోపణల పట్ల, క్రికెట్ ప్రపంచం పగడ్బందీగా చూస్తోంది. కానీ వైభవ్ తన ఆటతో అన్ని సందేహాలను పక్కన పెట్టే దిశగా ముందుకు సాగుతున్నాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 11-12-24 (4).pmd 4 12/11/2024, 5:30 AM